

చిత్ర బృందంతో నటుడు శివరాజ్ కుమార్

# శివరాజ్‌కుమార్ చిత్ర లాంఛనం ఆవిష్కరణ

**బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే:** హ్యాట్రిక్ హీరో శివరాజ్‌కుమార్ నటించిన ఎస్ఆర్‌కె (శివరాజ్‌కుమార్) చిత్ర లాంచనం, గోడ పత్రికలను ఆయన సోదరుడు రాఘవేంద్ర రాజ్‌కుమార్ బుధవారం ఆవిష్కరించారు. మంత్రిమాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నటుడు శివరాజ్‌కుమార్, దర్శకుడు లక్కీ గోపాల్, చిత్ర సాంకేతిక నిపుణులు, మాల్ యాజమాన్య ప్రతినిధి నితిన్ బిర్ తదితరులు పాల్గొన్నారు. శివరాజ్ కుమార్ త్రిపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో సామాజిక సందేశం కూడా ఉంటుందని దర్శకుడు తెలిపారు. కన్నడ రాజ్యోత్సవాలను పురస్కరించుకుని ఈ గోడపత్రిక, లాంచనాన్ని ఆవిష్కరించామని ఆయన వెల్లడించారు.